ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 06-07-2026 | పేజీలు :08

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

సూర్యాపేట, జూలై 05 (విజన్ ఆంధ్ర):



అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయుడు కల్లూరి నాగయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు తన సేవా కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శం గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఓ రాష్ట్ర అధ్యక్షులు మటట్టపల్లి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి చంద్రశేఖర్, వ్యవస్థాపకులు వేణు గోపాలస్వామి, ఎంఈఓ లు శ్రీనివాస్ గౌడ్, గోపాలరావు, రాముల నాయక్,ఎం రమేష్, కల్లూరి లక్ష్మీ నరసింహ ప్రసాద్, స్వప్న, కల్లూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతోనే పేదల సొంతింటి కల సాకారం : ప్రభుత్వ విప్ వేముల వీరేశం

రామన్నపేట, జులై 5 (విజన్ ఆంధ్ర)



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారానే పేద కుటుంబాల సొంతింటి కళ సాకారమవుతోందని, ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలో ని ఇంద్రపాల నగరం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమనికి, ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి .గ్రామానికి చెందిన మల్లం ధనమ్మ, పాగుడల వెంకటేశం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహాలను, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ,లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు, ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని కమ్మలపల్లి మధు నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని,వారికి అభినందనలు అందజేశారు.కొత్త ఇంట్లో ఆ కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.( పజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,అర్హులైన ప్రతి పేదవానికి సొంతిల్లు దక్కాలనేదే ప్రభుత్వ సంకల్పమని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ పూస బాల నర్సింహ,కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాల కిషన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెడబోయిన వెంకటేశం, ఎగర్దాసు సురేష్ ,కీసకిరాణ్పాల్గొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం





### కారును వెనుక నుండి ఢీ కొట్టిన ప్రైవేటు బస్సు నలుగురు మృతి
### ఒకే కుటుంబంలో భార్య, కుమారుడు,కుమార్తె ముగ్గురు మృతి భర్తకు తీవ్ర గాయాలు
### ఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

చిట్యాల, జూలై 5 (విజన్ ఆంధ్ర);

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.మృతులు హైదరాబాద్ వైపు ఎపి 09 సీఆర్ 0010 నంబర్ గల వెర్నా కారులో ప్రయాణిస్తుండగా వెనుక నుంచి ఓడీ 18 క్యూ 6786 నంబర్ గల అర్షియా ట్రావెల్స్ బస్సు వచ్చి ఢీకొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో కట్ట శ్రీకర్ ప్రసాద్ (62),మాలిరెడ్డి విజయలక్ష్మి (40),మాలిరెడ్డి శ్రియా (17),మాలిరెడ్డి ప్రభవ్ (12) మృతి చెందారు.గాయపడిన వ్యక్తి మాలిరెడ్డి వీర వెంకట నాగ వరప్రసాద్ బాబు (45),బ్యాంక్ మేనేజర్.వరప్రసాద్ బాబు భార్య,కుమార్తె,కుమారుడు ఈ ప్రమాదంలో మృతి చెందారు.వారితో పాటు కుటుంబ మిత్రుడు శ్రీకర్ ప్రసాద్ కూడా మృతి చెందారు. సమాచారం అందుకున్న వెంటనే సీఐ సురేష్,ఎస్సై రవికుమార్ సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘటన స్థలాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్,సురక్షిత దూరం పాటించకపోవడం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ,అప్రమత్తంగా ప్రయాణించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఘటనపై ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు వేగవంతమైన పోలీసు సేవలు అందించాలి

### కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ
### కోదాడ పట్టణంలో ప్రజల భద్రతలో పోలీసు కృషి
### భద్రతా చర్యల్లో భాగంగా ఆధునిక విధానాన్ని అనుసరిస్తూ పట్టణాన్ని సెక్టార్లుగా విభజించి రక్షణ
### ట్రాఫిక్ నియంత్రణకు ఆపరేషన్ రోప్ కార్యక్రమం షురూ

కోదాడ, జూలై 05 (విజన్ ఆంధ్ర):

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు.ఈ క్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది ఎస్పీకి గౌరవంతో స్వాగతం తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన పోలీసు కావాతును పరిశీలించి, పోలీస్ సిబ్బంది సామాగ్రిని అయన తనిఖీ చేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనంలో ఉన్న వాహనాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నమోదు, ఫిర్యాదులపై పోలీసు స్పందన ను పరిశీలించారు. స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రకాల



అధికారులను పరిశీలించారు, స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల తీరు, కేసుల దర్యాప్తు ను పరిశీలించి, కేసుల్లో దర్యాప్తు ఫిర్యాదుల, ఫిర్యాదుల దర్యాప్తును పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని వారికి ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇండ్లకు వెళ్లి కేసులు నమోదు చేసే డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్స్ పై నిగా ఉంచి వారు మళ్లీ నేరాలకు పాల్పడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో ప్రజలకు భద్రత కల్పించడంలో ,(మిగతావార్త 2వ పేజీలో )

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, జూలై 5 (విజన్ ఆంధ్ర):



హైదరాబాద్లోని ప్రజా భవన్లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖమంత్రి భట్టి విక్రమార్కనుదేవరకొండశాసనసభ్యులు నేనా వత్ బాలు నాయక్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల బలోపేతం, పెండింగ్లో ఉన్న విద్యుత్ సంబంధిత పనులు, కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, లైన్ల విస్తరణతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర ప్రధాన సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రిని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## డిగ్రీ విద్యార్థులకు రెడ్డి జాగృతి చేయూత

**భువనగిరి, జూన్ 05 (విజన్ ఆంధ్ర):**



విద్యాదానం అనేది ఈ భూ ప్రపంచం మీద అన్నిటికంటే ఉత్తమమైన దానం అని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక వ్యక్తి విద్యావంతుడు గా పరిపూర్ణుడైతే ఒక కుటుంబం మొత్తం తన పేదరికం దూరం పెట్టగలుగుతుంది అని అన్నారు.అటువంటి మహోన్నతమైనటువంటి ప్రతి ఒక్కరి జీవితంలో అవసరమైనటువంటి విద్యను కులం పేరు చెప్పి దూరం చేయటం అనేది బహుశా మన భారతదేశంలోనే జరుగుతున్నది అని తెలిపారు. ప్రతిభావంతులకు సమాన అవకాశాలను అందించడం ద్వారా దేశ పునాదులు బలపడతాయన్న నిజాన్ని తెలుసుకోలేకపోతున్నటువంటి మన ప్రభుత్వాలు మన దేశానికి తీరని నష్టాన్ని తీసుకువస్తున్నాయి అని అన్నారు.ఆ కారణంగానే ప్రతిభావంతులకు కులం పేరుతో అవకాశాలను దూరం చేస్తున్న కారణంగా మేధో వలసలతో ఇతర దేశాలకు మన మేధావుల సేవలు ఉపయోగపడేలా చేస్తున్నటువంటి మన ప్రభుత్వ తీరు ఎప్పటికీ మారుతుందో మనకు తెలియదు.కానీ ఈలోపుజరగాల్సిన నష్టం జరిగిపోతూ ఉంది అని అన్నారు.ఆ నష్టాన్ని భర్తీ చేయడంలో భాగంగా రెడ్డి జాతి ఔన్నత్యం కోసం ఉన్నతి కోసం విద్య లో ప్రతిభ ఉండి అవకాశం లేక వెనకబడిపోతున్న కుటుంబాలకు చేయూత అందించాలని ఒక సంకల్పంతో 10 సంవత్సరాల మన రెడ్డి జాగృతి పోరాట ప్రస్థానం లో రెడ్ల హక్కుల కోసం నిరంతర పోరాటంతో పాటు మరొక ఆలోచన కూడా చేసింది అని అన్నారు.ఇప్పుడే మొదలైన ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో 70 శాతం ఉత్తీర్ణత పొంది ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రెడ్డి కుటుంబాలకు చేయూత అందించడంలో భాగంగా మీ ముందుకు ఒక అద్భుత అవకాశాన్ని తీసుకువచ్చింది రెడ్డి జాగృతి. డిగ్రీ కి సంబంధించిన మూడు సంవత్సరాల ఫీజు లో అర్ధ భాగం విద్యార్థి కట్టుకున్నట్లయితే మిగిలిన అర్ధ భాగం రెడ్డి జాగృతి కట్టడానికి సిద్ధంగా ఉంది అని అన్నారు.ఈ మూడు సంవత్సరాలు ఫీజు లో అర్ధ భాగం కట్టడంతో పాటు ప్లేస్మెంట్ కూడా ఆ విద్యా సంస్థ మీద నమ్మకంతో రెడ్డి జాగృతి బాధ్యతగా తీసుకుంటుందనీ తెలిపారు.మన పిల్లలను విద్య తో పాటు ఉద్యోగానికి అవసరమైనటువంటి నైపుణ్యతను, సాంకేతికతను నేర్పి ఒక పరిపూర్ణ విద్యార్థిగా, సమర్థుడిగా తీర్చిదిద్దడంలో చేయి తిరిగిన ఒక అత్యున్నత విద్యాసంస్థ లో చదివిద్దాం అని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుపేదలైన రెడ్డి విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించినారు.

## అపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్..

**సూర్యాపేట, జూలై 05 (విజన్ ఆంధ్ర)**



ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంలో 41 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19,50,750 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో చికిత్స ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ పిల్లల రమేష్ నాయుడు, జ్యోతి కరుణాకర్ ,మేగ్య తండా సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, ముదిరెడ్డి ఎల్లరెడ్డి, యాట ఉపేందర్,మర్ల కరుణాకర్ రెడ్డి, కంచర్ల వేణు రెడ్డి, దండ అర్విండ్ రెడ్డి, ధరవత్ ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుంగతుర్తి, జులై 5 ( విజన్ ఆంధ్ర )**



బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి, జగదీష్ రెడ్డితో పాటు ప్రాజెక్టు సందర్శనకు వెళున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు మరియు ఇతర నాయకులను పోలీసులు నిర్బంధించడం, అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సముద్రంలో వృథాగా కలిసిపోతున్న గోదావరి జలాలను మెడిగడ్డ వద్ద నిల్వ చేసి, కన్నెపల్లి వద్ద మోటార్లు నడిపి కాలువల ద్వారా రైతాంగానికి సాగునీరు అందించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం తరఫున పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపిం చారు. ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరగా, వారి పర్యటనకు ఆటంకాలు సృష్టిస్తూ పోలీసులు నిర్బంధించడం దురదృష్టకరమని అన్నారు.గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో పాలన సాగిస్తూ, మెడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయకుండా గోదావరి జలాలను సముద్రంలోకి వదులుతోందని విమర్శించారు. దీంతో యాసంగి సీజన్‌లో సాగునీటి కొరత ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.వానాకాలం ప్రారంభమై 45 రోజులు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్న సమయంలో కూడా ప్రభుత్వం గోదావరి జలాలను వృథాగా సముద్రంలోకి వదలడం రైతాంగంపై నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించిన తాటికొండ సీతయ్య, ప్రజలు మరియు రైతులు తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, పోలేపాక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి ఘన సన్మానం

**అనంతగిరి, జులై 05 (విజన్ ఆంధ్ర):**



అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయిన ముసుకు శ్రీనివాసరెడ్డి కి ఆదివారం మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లు సుబ్బారావు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ముసుకు శ్రీనివాసరెడ్డినీ రెండవసారి ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అయన ఎంతో సౌమ్యులనీ మృదుస్వభావి అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో రానున్న ఎంపిటిసి ,జెడ్పీటీసీ, సింగిల్ విండో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందనీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననితనపై నమ్మకం ఉంచి రెండవసారి మండల పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దె రాంబాబు, మేళ్ళచెర్వు చిన బిక్షం ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వేగవంతమైన పోలీసు సేవలు అందించాలి

పోలీస్ శాఖ రాత్రింబవళ్లు కృషి చేస్తుందనీ, సమాజ భద్రత, నేరాలు నివారించడంలో పట్టణ పౌరులు వ్యాపారులు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎక్కువ మొత్తంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ప్రజలకు ప్రజల ఆస్తులకు మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతులను అవలంబించి పట్టణాన్ని పోలీసు సెక్టార్లుగా విభజించి నిరంతరం పోలీసు గస్తీ, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణంలో సామాన్య పౌరులకు సామాన్య వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా నిఘా ఉంచామని అన్నారు. కోదాడ పట్టణం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆనుకొని ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మన సమాజాన్ని మన పిల్లలను డ్రగ్స్ అనే భూతం పట్టి పీడిస్తుందని గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టణంలోకి రాకుండా సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని కోరారు. మహిళలు పిల్లల భద్రతలో ప్రాధాన్యమిస్తూ పనిచేస్తున్నామని మహిళలను ఎవరైనా వేదించిన ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, ఎస్ఐ లు అంజి రెడ్డి, సుదీర్, ఉపేందర్ రెడ్డి, మల్సూర్, ఆర్ఎస్ఐ అశోక్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ ఆబేద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

**భువనగిరి జూన్ 05(విజన్ ఆంధ్ర):**



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడంజరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

## వాన కోసం రైతన్న ఎదురు చూపు..!

### ఆకాశం వైపు ఆశగా చూపులు..
### ఖరీఫ్ సాగుపై పెరుగుతున్న ఆందోళన
### వర్షాభావంతో సాగు పనులకు బ్రేక్..
### పంటల భవితపై రైతుల్లో బెంగ

**గుండాల, జూన్ 05 ( విజన్ ఆంధ్ర):**



ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో మండల వ్యాప్తంగా రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకొని పొలాల్లోకి దిగేందుకు సిద్ధంగా ఉన్న రైతులకు వర్షాభావం నిరాశను మిగులుస్తోంది. ఆకాశం మేఘావృతమవుతున్నా వర్షాలు కురవకపోవడంతో అన్నదాతల ఆశలు అడియాసలుగా మారుతున్నాయి.మొక్కజొన్న, పత్తి, వరి, కంది, పెసర తదితర ఖరీఫ్ పంటల సాగు ఆలస్యమవుతోంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో విత్తిన పంటలు తేమ లేక మొలక దశలోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో చిరుజల్లులు కురిసినా అవి సాగుకు సరిపడా ప్రయోజనం చేకూర్చలేదని చెబుతున్నారు.వ్యవసాయం పై ఆధారపడిన వేలాది కుటుంబాలు వర్షాలపైనే ఆశలు పెట్టుకున్నాయి. మరో వారం రోజుల పాటు కూడా గణనీయమైన వర్షాలు కురవకపోతే ఖరీఫ్ సాగు మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెట్టినా పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొనడంతో రైతన్న కళ్లన్నీ ఆకాశంపైనే నిలిచిపోయాయి.

## అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

**సూర్యాపేట, జూలై 05 (విజన్ ఆంధ్ర)**



అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయుడు కల్లూరి నాగయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు తన సేవా కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఓ రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి చంద్రశేఖర్, వ్యవస్థాపకులు వేణు గోపాలస్వామి, ఎంఈఓ లు శ్రీనివాస్ గౌడ్, గోపాలరావు, రాముల నాయక్,ఎం రమేష్, కల్లూరి లక్ష్మీ నరసింహ ప్రసాద్, స్వప్న, కల్లూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు ఘన స్వాగతం

**భువనగిరి జూన్ 05(విజన్ ఆంధ్ర):**



బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం పర్యటనలో భాగంగా మార్గమధ్యలో భువనగిరి బైపాస్ రహదారిలో న్యూ వివేర హోటల్లో వారిని ఘనంగా స్వాగతించి సత్కరించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మరియు ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికినారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం

**సూర్యాపేట, జూలై 05 (విజన్ ఆంధ్ర):**




విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో సేవలందించిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీధి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో ఎల్‌ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ మేక వెంకన్న ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, మేక వెంకన్న తన ఉద్యోగ జీవితమంతా అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకే పరిమితమని, సమాజ సేవకు మాత్రం అంతం కాదన్నారు.అనంతరం మేక వెంకన్న ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సాకారం..

**సూర్యాపేట, జూలై 05 (విజన్ ఆంధ్ర):**



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సొంతింటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 6వ వార్డు గిరినగర్‌లో నరేంద్రుని వారి నూతన ఇందిరమ్మ ఇంటిని వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేసి, వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దండు శంకరమ్మకి ఆర్థిక సహాయం

**ఆత్మకూర్ (ఎం), జులై 5 (విజన్ ఆంధ్ర)**



పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన దండు శంకరమ్మకి బియ్యం,మరియు డబ్బులు అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల నుండి పింఛన్ రాక కూరగాయలకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతూ మాతో తమ ఆవేదన చెప్పింది మాకు తోచిన సహాయంగా డబ్బులు బియ్యం అందజేశాము అని తెలిపారు.

## ఈదురు గాలులకు కూలిన విద్యుత్ స్థంభం..

### కరెంట్ వైర్లు తెగి మూడు పాడి గేదెలు ఒక కుక్క మృతి

**తిరుమలగిరి సాగర్, జులై 05 విజన్ (ఆంధ్ర):**



మండలం లోని బోయగూడెం గ్రామ శివారులో ఆదివారం బలమైన ఇదురు గాలు లతో విద్యుత్ స్థంభం కూలి కరెంట్ వైర్లు తెగి పొలాల్లో ఘటన చోటు చేసుకుంది అదే సమయంలో మేతకు వెళ్తున్న భాషం శ్రీనివాస్‌కు చెందిన రెండు గేదెలు , నెమలి వెంకట్‌రెడ్డి కి చెందిన ఒక గేదె ,ఒక కుక్క విద్యుత్ వైర్లను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. వారికీ జీవన ఆధారం అయినా గేదెలు సుమారు వాటి విలువ రెండు లక్షలు ఉంటుంది అని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన పై సంబం ధిత విద్యుత్ శాఖ అధికారులు తగిన న్యాయం చేయాలి అని కోరారు.

## క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా కో- ఆర్డినేటర్‌గా జహంగీర్ జాన్

**భువనగిరి జూన్ 05(విజన్ ఆంధ్ర):**




ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్, యాదాద్రి భువనగిరి జిల్లా కో- ఆర్డినేటర్ గా యాదగిరిగుట్ట కు చెందిన రెవరెండ్ జాన్ జహంగీర్ ఎన్నికైనట్లు జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ్ రాజు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా గద్దపాటి విజయ్ రాజు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో క్రైస్తవుల పక్షాన ఉంటూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని జహంగీర్ ను కోరుతూ జిల్లా కో- ఆర్డినేటర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా క్రైస్తవుల పక్షాన ఉంటూ, వారి హక్కుల కొరకు చేస్తున్న పోరాటం, సేవలను గుర్తించి నాకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేస్తానని అన్నారు.దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాయే ప్రధాన అంశంగా భవిష్యత్తులో పోరాటం కొనసాగిస్తామని అన్నారు. జిల్లా కో- ఆర్డినేటర్ గా తన నియామకానికి కృషి చేసిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ , జాతీయ అ ధ్యక్షులు విజయ్ రాజుకు,నాయకులకు జహంగీర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కంటైనర్ లారీ ఢీకొని మహిళ మృతి..

### - ఫ్లైఓవర్ నిర్మించాలని రాస్తారోకో

**మిర్యాలగూడ, జూలై 05 (విజన్ ఆంధ్ర):**



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు చౌరస్తా వద్ద అద్దంకి--నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి చెందగా, ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డారు. టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాటర్ ట్యాంక్ తండాకు చెందిన ధనావత్ కమ్లి (55), ఆమె భర్త సక్రును రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కమ్లి అక్కడికక్కడే మృతి చెందగా, సక్రు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించిగా, తీవ్ర గాయాలు అయిన సక్రూ ను మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం అనంతరం స్థానికులు, బంధువులు మృతదేహంతో హైవేపై రాస్తారోకో నిర్వహించారు. నందిపాడు చౌరస్తాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు వెంటనే ఫ్లైఓవర్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జులై,ఆగస్టు నెలలో విద్యా వైద్య రంగ సమస్యలపై సిపిఎం పోరాటం

**-పేద, మధ్య తరగతిని పీల్చి పిప్పి చేస్తున్న ప్రైవేటు రంగం**
**-ప్రైవేటు హాస్పిటల్ మరియు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ లేదా**
**- ఎండి జహంగీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి**

**భువనగిరి జూన్ 05(విజన్ ఆంధ్ర):**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో గత రెండు రోజుల నుండి జరుగుతున్న సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో వైద్యరంగంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై జులై ఆగస్టు మాసాల్లో సిపిఎం ఉధృత పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటికే సిపిఎం శ్రేణులు జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలలో కనీస వస్తువులు లేక బిల్డింగులు పాతబడిపోయి ఎప్పుడు పడిపోతాయో తెలియని అయోమయ స్థితిలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారని, పాఠశాలల్లో ల్యాబ్ వసతులు ఫర్నిచర్ సమస్యలు మరుగుదొడ్డి సమస్య ఉన్నాయని అదేవిధంగా జిల్లావ్యాప్తంగా సుమారు 300 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వస్తువులు లేవని ఇలాంటి పరిస్థితులలో గత్యంతరం లేక పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లవలసిన దుస్థితి వస్తుందని దీనినే అదనుగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తూ కుటుంబాలను అప్పుల పాలు చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని తగ్గించాలని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని తరగతికి ఒక గదిని నిర్మించాలని ప్రీ ప్రైమరీ పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ తరగతులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులు మరియు మౌలిక




వసతుల కొరతను తీర్చి సామాజిక హోదాను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో మెరుగైన వైద్యం అందక పేద మధ్యతరగతి ప్రజలు హైదరాబాదు కార్పొరేట్ వైద్యాన్ని ఆశ్రయించవలసిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాకు కూత వేటు దూరంలో ఉన్న ఎయిమ్స్ లో పూర్తిస్థాయి వైద్యం లేక జిల్లా ఆస్పత్రిలో అరకొర వైద్యం ఉండడం మూలంగా రామన్నపేట ఆలేరు మోత్కూరులో వంద పడకల ఆసుపత్రులు మంజూరు చేస్తామని వాగ్దానం చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు మంజూరు లేదని వారన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేటు ఆసుపత్రులు ప్రజల వద్ద నుండి జలగల్లా వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారన్నారు. ఈ నేపథ్యంలో జులై ఆగస్టు మాసంలో ప్రజలందరికీ విద్యా వైద్యం అందుబాటులోకి తేవాలని పిఎం వదులుక పోరాటాల నిర్వహిస్తుందని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా పార్టీ జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు కల్లూరి మల్లేశం వ్యవహరించగా శిక్షణ తరగతులలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ ,జిల్లా కమిటీ సభ్యులుమండల కార్యదర్శులుజిల్లా ముఖ్యనాయకత్వం పాల్గొన్నారు.

# నాలుగేళ్లుగా అసంపూర్తిగా ప్రాథమిక పాఠశాల భవనం

**వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్**

**గట్టుప్పల్, జూలై 5 (విజన్ ఆంధ్ర):**



గట్టుపల్ మండల కేంద్రంలో నాలుగేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సర్వేలో పాల్గొన్న ఆయన అనంతరం మాట్లాడారు. 2022లో పాఠశాల భవన నిర్మాణానికి బేస్‌మెంట్ వేసి పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ పూర్తి చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోం దన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాఠశాలను దత్తత తీసుకుంటామని ప్రకటిం చినా, ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. పాఠశాలలో తరగతి గదు లు, వంటగది వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. అలాగే గట్టుపల్‌మండలానికి ప్రత్యేక ఎం ఈఓ కార్యాలయం, అవసరమైన సిబ్బంది లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశా లల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవని, నామాపురం, అంతంపేట గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో వంటగదులు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే సాకుతో నియామకాలు చేపట్టకపోవడం సరికాదన్నారు. మండలంలోని పాఠశాలల్లో మొత్తం 831 మంది విద్యార్థులు చదువు తున్నారని, వారి భవిష్యత్తు దృష్ట్యా విద్యా మౌలిక వసతుల కల్పనపై ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే మండలానికి ఎంఈఓ కార్యాలయం, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే చొరవతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటివెంకటేశం,ముసుకు బుచ్చిరెడ్డి,ఎండీరబ్బానీ పాల్గొన్నారు.

# గంజాయి మొక్కను కూకటి వేళ్ళతో పీకేస్తాం..

**సూర్యాపేటలో బలమైన శక్తిగా ఉన్న కాంగ్రెస్.**
**ఈ ఎన్నికల్లో మూడు రంగుల జెండా ఎగురవేసే బాధ్యత నాది**
**పార్టీ ఇచ్చే ప్రతి ఆదేశాన్ని తూచా తప్పకుండా పూర్తి చేయాలి**
**ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

సూర్యాపేట జులై 05 (విజన్ ఆంధ్ర)

మా తాత ముత్తాతల నుంచి నాన్నగారితో సహా నాలుగవతరమైన నేను కూడా కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ పటిష్టత కోసం ఎంత దూరమైనా వెళతానని ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి వారి నివాసంలో ఇటీవల నూతనంగా నియామ కమైన సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, సూర్యాపేట మం డల అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి,చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్ననాయక్, ఆత్మకూర్ ఎస్‌మండల అధ్యక్షుడు ముసుగు రామ చంద్రారెడ్డి, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు తూముల సురేష్ మర్యాద పూర్వకంగా తనను కలిసిన సందర్భంగా మాట్లాడారు. చిన్నచిన్న పొరపాట్ల వల్ల గత ఎన్నికల్లో అసెంబ్లీ సీటు కోల్పోవడం జరిగిందని తర్వాత జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ ఇచ్చావ న్నారు. సూర్యాపేటలో మూడు రంగుల కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మనందరి లక్ష్యమన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి మంత్రులు చెప్పినట్లుగా



తులసివనంలో గంజాయి మొక్క ఉందని దాన్ని కూకటివేళ్లతో పెకిలించే బాధ్య త నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సీనియర్ నాయకులు సమర్ధవంతంగా పనిచేసే నాయకులతో కమిటీ మీ ముందుకు వచ్చిందని సామాజిక న్యాయం కోణంలో కూడా ఆలోచించి ఏ కమిటీని ఎన్నిక చేయడం జరిగిందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ ఉందని వచ్చే ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమన్నారు. ప్రస్తుతం సార్ ప్రక్రియ ఎనిమరేషన్ జరుగుతుందని నాయకులు కార్యకర్తలు వచ్చే నెల రోజులు పార్టీ ఏ ఆదేశించిన సమర్ధవంతంగా పనిచేసే పూర్తి చేయాలన్నారు. పదవుల కోసం సీనియర్ నాయకులు కూడా పోటీ పడ్డారని పదవులు రాలేదని బాధపడవద్దని ఇంకా చాలా పదవులు ఉన్నాయని పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి..

**కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్.**
**24వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం..**

**సూర్యాపేట, జూలై 05:(విజన్ ఆంధ్ర):**



ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమనే లక్ష్యంతో 24వ వార్డులో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ ఇంటి ఆవరణలో ఆదివారం లయన్స్ క్లబ్ సూర్యా పేట కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిం చింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకు న్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా కంటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరమవుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి వద్దకే తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శిబిరంలో నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు అందించడంతో పాటు, శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి తదుపరి చికిత్స కోసం సూచనలు చేశారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, చక్రం బబ్లు, నాగయ్య,అశోక్,బబ్లు, సైదులు, బన్నీ,పండు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా :శ్రీనివాస రెడ్డి

**అనంతగిరి,జులై 05 (విజన్ ఆంధ్ర):**

కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తనను రెండోసారి నాపై విశ్వాసం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతను అప్పగించిన నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత బాధ్య త తో, అంకితభావంతో పనిచేస్తాను అన్నారు. అనంతగిరి మండలంలోని అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులందరినీ కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి,మండల పార్టీ ప్రజల కోసం నిరంతరం పనిచేయడానికి కృషి చేస్తాననీ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన పార్టీ నాయకత్వానికి



మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, మండల ప్రజల అందరి సహకారం, ఆశీర్వాదాలతో అనంతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి నా వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

## ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

**చిలుకూరు జూలై 05 (విజన్ ఆంధ్ర ):**



చిలుకూరు మండలకేంద్రం లో ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నిక లను మాజీ చైర్మన్ ముక్కా వీరబాబు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పాలక వర్గం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పాలకవర్గ నూతన చైర్మన్ గా కొడారు రోశయ్య, ఉపాధ్యక్షులుగా దొడ్డా రాంబాబు, సంఘ డైరెక్ట ర్లుగా బండి శ్రీని వాసరావు,కొడారువేంకటేశ్వర్లు,మంకెన వెంకయ్య, వేదాసుభారతమ్మ సుం౯గాని. యాదగిరి,కోడారు నర్సింహారావు ,గండు లక్ష్మయ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా నన్ను ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు సంఘ సభ్యులకు అందరికీ ధన్యవా దాలు తెలిపారు. ఆనంద్ డైరీని సంఘ డైరెక్టర్లు, గ్రామ పెద్దల సహకారంతో ముందుకు తీసుకెళ్తానని డైరీని లాభాల్లో నడపటానికి కృషి చేస్తానని తెలిపారు.

## మూసి కుడి కాలువలో పడి గొర్రెల కాపరి మృతి


**కేతేపల్లి జూలై 5 (విజన్ ఆంధ్ర)**



మృతుడైన మొదాల లింగయ్య తండ్రి జానయ్య, వయసు: 46 సం., రాలు, కులం: యాదవ్, వృత్తి: గొర్రెల కాపరి వ్యవసా యం, నివాసం: కొత్తపేట గ్రామం కేతపల్లి మండలం అనువ తడు వృత్తిరీత్యా గొర్రెలు కాచుకుంటూ మరియు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. రోజు మాదిరి గా రోజున మృతుడు తన గొర్రెలను తీసుకొని ఉదయం 10 గంటల సమయం లో గుడివాడ గ్రామం వైపు గల గోదాం ఏరియాలో గొర్రెలు మేపడానికి వెళ్ళినాడు. సాయంత్రం ఏడు గంటలకు సమయంలో గొర్రెలు మాత్రమే ఇంటికి రావడంతో మృతుడు ఆచూకీ గురించి తన కుటుంబ సభ్యులు కొత్తపేట చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతుకుతుండగా మరుసటి రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో మృతుని యొక్క శవం కొత్తపేట గ్రామ శివారులోని కాటమయ్య గుడి దగ్గర గల మూసి కుడి కాలువ లో దొరికినది. మృతుడు యొక్క పెద్ద కుమారుడైన మోదాల సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కేతపల్లి ఎస్సై సతీష్ దర్యాప్తు ప్రారంభించారు.

## తూముల సురేష్ రావును కలిసిన వగ్గు రవి

**పెన్ పహాడ్, జులై 5 ( విజన్ ఆంధ్ర) :**



పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తూముల సురేష్ రావు ని పెన్ పహాడ్ గ్రామ సర్పంచ్ వగ్గు రవి ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ రావు కి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ వగ్గు రవి మాట్లాడుతూ.. "నా బాస్, నా రాజకీయ గురువు తూముల సురేష్ రావు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేదల పెన్నిధి. వారి మార్గదర్శకత్వంలో గత 23 సంవత్సరాలుగా నేను ఒక సాధారణ కార్యకర్తగా పనిచేస్తున్నాను. నాలాంటి సామాన్య కార్యకర్తను గుర్తించి, నేడు గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇచ్చి అందల మెక్కించిన అన్న రుణాన్ని నేను జీవితంలో ఎన్నడూ తీర్చుకోలేను" అంటూ అత్యంత భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో కూడా సురేష్ రావు అద్భుతమైన నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు నిరంతరం శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## వెల్లంకిలో బోరు మోటార్ ప్రారంభించిన సర్పంచ్

**రామన్నపేట, జులై 5 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని వెల్లంకి గ్రామం 4వ వార్డులో మాధవ రెడ్డి విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరు మోటర్ ను ఆదివారం గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు మెంబర్ సండ్ల లింగయ్య,గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. 4వ వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బంది తీర్చేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ బోరు మోటర్ ను ఏర్పాటు చేశామని, ఆమె తెలిపారు. ఇకపై వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోజూ సకాలంలో మంచినీటిని అందిస్తామని, సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంచినీటి సౌకర్యం కల్పించినందుకు సర్పంచ్ ఇడెం రాధశ్రీనివాస్ కు,వార్డు మెంబర్‌కి 4వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా యాప్ ను తక్షణమే రద్దు చేయాలి

### ప్రజా పోరాటాల ద్వారానే పేద ప్రజల సమస్యల పరిష్కారం
### యువతను, రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలు
### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మర్రిగూడ, జులై 0(విజన్ ఆంధ్ర):**




దేశంలో ఎక్కడా లేని విధంగా యూరియా యాప్ ను తీసుకొచ్చి రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని తక్షణమే ఈ యాప్‌ను రద్దు చేయాలని శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మర్రిగూడ మండలం కుదబాక్షిపల్లి గ్రామంలో జూలై 5న సిపిఐ గ్రామ శాఖ సమావేశం ఎర్రజాల సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రజా పోరాటాల ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వా తంత్ర్యాలు కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమేనని గుర్తుచేశారు. నాయకులు నిబద్ధతతోగ్రామాల్లోపనిచేసి ప్రజలపక్షాన నిలవాలని పిలుపునిచ్చారు.

**యువతను, రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలు..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఆయన తీవ్రస్థాయిలో ద్వాజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, పేద ప్రజల హక్కులను హరించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని కేంద్రం విస్మరించిందని, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని మండపడ్డారు. నిరుద్యోగ యువతను మభ్యపెట్టడానికి కులం, మతం పేరుతో దేశం లో మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, బి. సురేష్, సిపిఐ గ్రామ శాఖ ప్రతినిధులు మేతరి యాదయ్య,ఇస్కిల మహేందర్, సత్యం, పున్నం లక్ష్మయ్య,ఏర్రజాల మహేందర్, యాట గిరి, పొట్ట అశోక్, ఈశ్వర్,ఐతగొని వెంకటయ్య,ఐతగోని సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత భాస్కర్ థియేటర్ ఎదుటే పబ్లిక్ అండర్‌పాస్ నిర్మించాలి

### అడ్వకేట్ చెరుకు శివకుమార్ గౌడ్ డిమాండ్

**చౌటుప్పల్,జూలై 5 (విజన్ ఆంధ్ర):**



చౌటుప్పల్ పట్టణంలో నిర్మాణం లో ఉన్న ఫ్లైఓవర్ ప్రాజెక్టులో భాగంగా పాత భాస్కర్ థియేటర్ ఎదుట ప్రజల అవసరాలకు అనుగుణంగా పబ్లిక్ అండర్‌పాస్ నిర్మించాలని మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ చెరుకు శివకుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని,సంబంధిత అధి ,కారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాంనగర్,కృష్ణానగర్,శాంతినగర్, కంచరకుంట్ల కాలనీ, గణేష్‌నగర్, విశ్వకర్మ కాలనీ, కౌండిన్యనగర్‌తో పాటు మొత్తం పది కాలనీలకు చెందిన వెయ్యికి పైగా కుటుంబాలు ఈ ప్రాంతం మీదుగానే నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. గతంలో ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాత భాస్కర్ థియేటర్ ఎదుటే పబ్లిక్ అండర్‌పాస్ నిర్మిస్తే వేలాది మంది ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించవచ్చని అన్నారు. అలాగే ఈ ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలు కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఎక్కువగా వినియోగించే ప్రాంతాన్ని పక్కనపెట్టి వేరే చోట పబ్లిక్ అండర్‌పాస్ నిర్మించడం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల రాకపోకలు,స్థానిక అవసరాలు, భవిష్యత్ ట్రాఫిక్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పాత భాస్కర్ థియేటర్ ఎదుటే పబ్లిక్ అండర్‌పాస్ నిర్మించేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను అడ్వకేట్ చెరుకు శివకుమార్ గౌడ్ కోరారు.

## ఘనంగా శ్రీ భూనీలా సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం

రామన్నపేట జులై 5(విజన్ ఆంధ్ర )



రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ భూనీలా సమేత చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అదివారం ఆలయం ప్రాంగణంలో శ్రీ భూనీలాసమేత చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవా న్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రామన్నపేట పట్టణసర్పంచ్, గరిక సత్యనారాయణ రాధిక, ఉప సర్పంచ్ మోటే రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ లవనం ఉపేందర్, అర్చకులు, కలంపూడినర్సింహ చార్యులు, మారెపల్లి రవికుమార్ చార్యులు, గూడవరదాచార్యులు, కారంపూడి కృష్ణమాచార్యులు,మరిగంటిసీతారామ చార్యులు, జెల్లా వేంకటేశం,బసారాజు ఆశోక్, కోంపల్లి సుదేష్, కోంపల్లి విజయనంధం,తమ్మిశెట్టిఆంజయ్య, కోట సుధాకర్,సింధంలింగయ్య, శీలానగభూషణం, రాధకీషన్, పాల్గొన్నారు.

## నేడు పోలేనుగూడెంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చిలుకూరు జూలై 05 (విజన్ ఆంధ్ర) :**బేతవోలు సబ్ స్టేషన్ పరిధిలో పోలేని గూడెం గ్రామ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా నేడు ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాలు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలేని గూడెం గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం నిలిపివేయబడుతుంది కారణం కొత్తగా 11 కేవీ లైన్ పనుల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుచున్నది కావున ఈ యొక్క విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని విద్యుత్ ఏఈ చిలుకూరు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.